అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 28మే 2023

జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

నవతెలంగాణ -రామన్నపేట

మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లోని నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధానిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జానీ, మండల కాంగ్రెస్ నాయకులు కే కరుణాకర్, కంచి మల్లేష్ మహమ్మద్ రిజ్వాన్ వెంకటరెడ్డి, మహేష్ రెడ్డి, బీరప్ప, సైదులు, నరసింహ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.5	24.6
సూర్యాపేట	44.2	35.1
యాదాద్రిభువనగిరి	42.3	29.8

ఫర్టిలైజర్ షాపుల నిలువు దోపిడీ

భూమిని నమ్ముకొని అరుగాలం రాత్రనకా పగలనకా కష్టపడి పంటలు పండించే రైతులకు కష్టాలు తప్పడంలేదు. పండిన పంటను మార్కెట్లో అమ్మాలన్నా.. అదునుకు పంటలు సాగు చేసేందుకు విత్తనాలు కొనాలన్నా రైతులు ఎప్పుడూ ఏదో ఒకచోట దోపిడీకి గురై అప్పులపాలవుతున్నారే తప్ప ఎలాంటి లాభం చేకూరడం లేదు.

- బ్లాక్ మార్కెట్లో అధిక రేట్లకు పత్తి గింజల అమ్మకాలు
- స్టాక్ ఉన్నా లేదని చెప్తున్న నిర్వాహకులు
- డిమాండ్ ఉన్న యుఎస్ 7067 అగ్రి, రేవంత్ ప్రవర్ధన్ కంపెనీ పత్తి రకాల సీడ్స్
- బిల్లు రిసీట్‌లో రూ.853 , విక్రయించేది రూ.1300-1400
- గింజల కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

ఖరీఫ్ సాగు రోహిణి కార్తె నెల ప్రారంభం కావడంతో ఈ ఏడాది రైతులు పత్తి పంటను సాగు చేసేందుకు వారికి దగ్గరలోని ఫర్టిలైజర్ షాపుల వద్దకు వెళ్లి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. గతేడాది రైతులు అధిక మొత్తంలో పత్తి పంటను సాగు చేశారు. కొంతమంది రైతులు యూఎస్ 7067 అగ్రి, రేవంత్ ప్రవర్ధన్ అనే కంపెనీ రకాల సీడ్స్‌ను సాగు చేశారు. ఆ రకం సీడ్స్ పంట దిగుబడి బాగా రావడంతో ఈ పంట సాగు చేసిన రైతులు తోటి రైతులకు ఈ రకం పత్తి పంట దిగుబడి చేస్తే పంట బాగా వస్తుందని చెప్పారు. ఆ రకాల పంటను సాగు చేసేందుకు పత్తి విత్తనాలను కొనుగోలు చేయడానికి కొండమల్లేపల్లి పట్టణంలో సాగర్ రోడ్డు హైదరాబాద్ రోడ్డులో ఉన్న పలు ఫర్టిలైజర్ షాప్‌ల్లో విత్తనాలను కొనేందుకు వెళ్తున్నారు. ఈ రకం గింజలు షాప్‌లో ఏదో ఒకచోట స్టాక్ దాచి ఉన్నప్పటికీ మావద్ద స్టాకు లేవని చెప్తూ వారికి నమ్మకం కలిగినటువంటి రైతులకు మాత్రమే విక్రయిస్తున్నారు. ఈ రకం గింజలు దొరకడం చాలా కష్టంగా ఉందని బ్లాక్ మార్కెట్లో మాకే కంపెనీలు అధిక రేట్లకు ఇస్తున్నాయని చెబుతూ ఒక్కో ప్యాకెట్‌కు రూ.1300 నుంచి 1400 వరకు విక్రయిస్తున్నారు. మరి కొంతమంది రైతులకు ఈ రకం గింజలు తమ వద్ద లేవని చెప్తున్నారు. ఖరీఫ్ సాగు సమయం ప్రారంభమవుతుండడంతో మున్ముందు గింజలు దొరుకుతాయో లేదో అన్న బెంగతో చేసేదేమీ లేక రైతులు 853 రూపాయల ఎమ్మార్పీ గల పత్తి ప్యాకెట్ రూ.1300 1450 రూపాయలకు కొనుగోలు చేసి తీసుకుపోతున్నారు. కొనుగోలు చేసిన రైతులకు ఇచ్చేటటువంటి బిల్లు రిసిప్ట్‌లో పత్తి ప్యాకెట్ ధర రూ.853 మాత్రమే రాసిస్తున్నారు. బయట ఎక్కడ ఎవరైనా అడిగితే అధిక రేట్లకు కొన్నామని చెప్పకుండా ఎమ్మార్పీ ధరలకే కొన్నామని చెప్పమని రైతులకు సలహాలిస్తూ ఒక్కో ప్యాకెట్ పైన 400 నుంచి 500 రూపాయలు అదనంగా వసూలు చేసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాలలో ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు వేరే రకం పత్తి గింజలు 10 ప్యాకెట్లు తీసుకుంటే మీరు అడిగిన రకం రెండు ప్యాకెట్లు ఇస్తామని చెబుతున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్లాక్ మార్కెట్లో ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించేటటువంటి ఫర్టిలైజర్ షాప్‌ల పైన దాడులు నిర్వహించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎమ్మార్పీ ధరలకే ఆయా రకాల పత్తి గింజలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని ఉన్నటువంటి కొండమల్లేపల్లి, దేవరకొండ ,పీఏ పల్లి, చింతపల్లి, చందంపేట, డిండి, నేరేడుగొమ్ము మండలాల్లో ఉన్నటువంటి పలు ఫర్టిలైజర్ షాపుల డీలర్లు సబ్ డీలర్ల ద్వారా రైతులకు ఇలాంటి రకాల పత్తి గింజలను ఎమ్మార్పీ ధరల కంటే అధికారం రేట్లకు విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా కొన్ని రకాల జీరో గ్రేడ్ విత్తనాలను సైతం రైతులకు అంటగట్టి రైతులను నిలువునా దోచుకుంటున్నట్టు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని ఫర్టిలైజర్ షాప్‌ల పైన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్యాకెట్ కు రూ.1400 చెబుతున్నారు
రైతు వంది శ్రీనివాస్ ,చిలకమర్రి గ్రామం



నాకు మా గ్రామంలో మూడు ఎకరాల వ్యవసాయ భూమితో పాటు మరో పదకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. పోయిన సంవత్సరం నేను మాచర్ల రెట్ట చింతల వెళ్లి రేవంత్ ప్రవర్ధన అనే పత్తి రకం సీడ్స్ ను ప్యాకెట్ కు రూ.980 పెట్టి కొనుగోలు చేసి పంట సాగు చేశాను. ఆ పంట దిగుబడి బాగా వచ్చింది. ఇప్పుడు అదే రకం సీడ్ కోసం కొండమల్లేపల్లి పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో ఉన్నటువంటి శ్రీ ధనలక్ష్మి ఫర్టిలైజర్ షాపులకు వెళ్లి అడగగా గింజలు కొనడం నీవల్ల అయితదా ప్యాకెట్ కు రూ.1400 రూపాయలు ఇస్తే ఇస్తా లేదంటే మా దగ్గర స్టాక్ లేదు అని చెప్పాడు. అంత డబ్బు పెట్టలేక ఇంటికి వెళ్లి పోయాను. అధిక రేట్లకు విక్రయించే ఫర్టిలైజర్ షాపుల పైన అధికారులు చర్యలు తీసుకొని ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలి.

ఫర్టిలైజర్ షాప్ లపై అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి
రైతు గణపురం యాదగిరి గుడిపల్లి



నేను గత సంవత్సరం 7067 అగ్రి కంపెనీ సీడ్స్ పత్తి పంటను సాగు చేశాను. పంట దిగుబడి బాగా వచ్చింది. ఈ సంవత్సరం కూడా అదే రకం పత్తి పంటను సాగు చేద్దామనుకొని కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో ఉన్నటువంటి ఓ ఫర్టిలైజర్ షాపుకు వెళ్లి పత్తి విత్తనాలను అడిగాను. ఈ రకం గింజలు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారు. ఒక్కో ప్యాకెట్ కు 1300 రూపాయలు రేట్ పెడితే అమ్ముతాం లేదంటే మా దగ్గర స్టాక్ లేదని చెబుతున్నారు. ఇలాంటి షాప్‌లపైన ఉన్నతాధికారులు దాడులు జరిపి చట్టపరంగా చర్యలు తీసుకొని రైతులకు ఎమ్మార్పీ ధరలకే ప్రతి విత్తనాలను విక్రయించేలా చూడాలి.

ఫిర్యాదు చేస్తే చర్య తీసుకుంటాం
మండల వ్యవసాయ అధికారి వెంకన్న

ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు రైతులకు పత్తి గింజలను ఎమ్మార్పీ ధరల కంటే బ్లాక్ లో అధికంగా రేట్లకు విక్రయించినట్లు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే అలాంటి వారిపై చట్టపరంగా చర్య తీసుకుంటాం. రైతులు విత్తనాలు, ఎరువులను కొనే సమయంలో తప్పనిసరిగా ఫర్టిలైజర్ షాప్ దుకాణ బిల్ రిసీట్‌ను తీసుకోవాలి. ఫర్టిలైజర్ షాప్‌లపై తనిఖీలు నిర్వహించి అధిక రేట్లకు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

ఎమ్మెల్సీ నిరసన దీక్షకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ



నవతెలంగాణ-నల్లగొండ

హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా శనివారం టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయం నుండి గడియారం సెంటర్ వరకు సంఘీభావ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కోర్టు కేసు వల్ల ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గత కొన్ని మాసాలుగా ఈ కుబేర్‌లో పెండింగ్లో ఉన్న బిల్లులు మే 31 లోపు చెల్లించాలని, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టాలని, కేజీబీవీ, యూఆర్ఎస్ సిబ్బందికి మినిమం బేసిక్ పే చెల్లించాలనే డిమాండ్లతో గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేడు ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన నిరసన దీక్ష చేపట్టారని చెప్పారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగా పట్ల నిర్లక్ష్యంగా ఉన్నదని, ప్రమోషన్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను నింపి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ కుబేర్‌లో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, టీఎస్జీఎల్ఐ, సరెండర్, మెడికల్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శులు రామలింగయ్య, నరసింహ, రమాదేవి, నలపరాజు వెంకన్న, ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, వై .సైదులు, పి. నరసింహ, రాకేష్, టీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డి, సంధ్య సంతోష, ప్రసాద్, రవి, ఉపేందర్, శంబయ్య, రమణ వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని మున్సిపల్ పరిధిలో వివిధ వ్యాపార వర్గాలకు సంబంధించిన ఫ్లెక్సీలు ,వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు , సైన్ బోర్డ్స్ ఏర్పాటుకు ముందస్తు మున్సిపల్ శాఖ అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే రీతిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేయడం సరైనది కాదని , ఎలాంటి అనుమతులు లేకుండా పెట్టిన ఫ్లెక్సీ లకు ఇప్పటికే నోటీసులు జారీ చేయనైనదని ముందస్తు అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా ప్రజావాణికి వచ్చే ప్రజల ఆరోగ్య దృష్ట్యా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించగలరని తెలిపారు.

మండు టెండలో ఉపాధి కూలీల అవస్థలు

- పిట్టల్లా రాలిపోతున్న కూలీలు
- పని ప్రదేశాల్లో కనీస వసతులు కరువు
- రెండు సార్లు ఫొటోలతో ఇబ్బందులు



నవతెలంగాణ -తుంగతుర్తి

గ్రామాల్లో వలసలు తగ్గించి స్థానికంగా పని కల్పించాలనే లక్ష్యంతో తెచ్చిన ఉపాధి హామీ చట్టం పూర్తిగా అమలు కావడంలేదు. నిబంధనల ప్రకారం... కూలీలు పనిచేసే చోట కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఉన్నా ఎలాంటి వసతులు కల్పించడంలేదు. పూట గడవాలంటే ఉపాధి పనులకు వెళ్లక తప్పని కూలీలు అసౌకర్యాల లేమితో ఎండలో నానా ఇబ్బందులు పడుతూ పనులు చేస్తున్నారు.ఉపాధి హామీ కింద ప్రస్తుతం గ్రామాలకు దూరంగా ఉన్న చెరువుల్లో గుంతలు,పూడిక తీసే పనులు కొనసాగుతున్నాయి. ఎర్రటి ఎండలో కష్టపడి చమటోడ్చి పనిచేసిన వారికి కాసేపు సేద తీరడానికి సైతం అందుబాటులో నీడలేని దుస్థితి నెలకొంది. పని ప్రదేశంలో టెంట్లు వేయాల్సి ఉండగా అధికారులు ఆ మాటే మర్చిపోయారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని ప్రదేశంలో నీడ,మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు,అందుబాటులో ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఏమీ కానరావడం లేదు. పనిచేస్తున్న సమయంలో గాయాలయితే ప్రథమ చికిత్స అందించడానికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు సైతం పని ప్రదేశంలో ఉండటం లేదు. నాలుగు ఐదు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయడమే మానేసింది.

గ్రామాల్లో సిగ్నల్స్ అంతంతే... అప్లోడ్ చేసేది ఎట్లా?
అయోమయంలో మేట్లు.... ఉపాధి కూలీలు

ఉపాధి హామీ చట్టం కింద పని చేసే కూలీల హాజరును ప్రతిరోజు కచ్చితంగా నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ ద్వారా నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇదే అంశంపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కమిషనర్ కు పంచాయతీరాజ్ అధికారులకు సర్క్యులర్ పంపారు. గ్రామాల్లో సెల్ ఫోన్ కు సిగ్నల్స్ రావడమే పెద్ద కష్టం..అలాంటిది మేట్లు ప్రతిరోజు ఆన్లైన్లో హాజరును నమోదు చేసుకోవడం కత్తి మీద సామే.. దీంతో కూలీలు తమ హాజరు నమోదుపై అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా అమలు చేసిన చోట్ల అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. కేంద్రం నిర్ణయం రాష్ట్రంలోని ఉపాధి కూలీల ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించేలా చేస్తుంది. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగానే తెరపైకి తెచ్చిన ఈ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కేంద్రం చెప్పింది ఒకలా... క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా...

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ఈ యాప్ ఉపయోగిస్తున్నారని అవగాహన లేని వారి పరిస్థితి ఏంటి అని పలువురి ప్రశ్న. ఉపాధి హామీ కూలీలు పిట్టల్లా రాలిపోతున్న పట్టించుకునేవారు కరువయ్యారని నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలని కనీసం రోజుకు 500 రూపాయలు పడేలా చూడాలని ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి
దండే సైదులు ఉపాధి హామీ కూలి



గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులు దూర ప్రాంతాల్లో చేపట్టడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అనేక ఇబ్బందుల మధ్య పనులు చేపట్టిన కూలి గిట్టుబాటు కావడం లేదు. గ్రామానికి సుమారు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో పనులు చేపడుతున్నారు. దీంతో వృద్ధులు కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం రోజు కూలి 300 రూపాయలు అయినా పడేలా చూడాలి.

కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతులివ్వాలి

నవతెలంగాణ–కోదాడరూరల్

కోదాడ పీఏసీఎస్ పరిధిలోని గుడిబండ గ్రామంలో గోదాం నిర్మాణంలో భాగంగా ముందుగా చేపట్టబోయే ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో డిసిఓని కలిసి గోదాం నిర్మాణం కోసం నాబార్డు నుండి వచ్చిన అనుమతులు, కార్యవర్గం తీర్మానించిన కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కాంపౌండ్ వాల్ నిర్మాణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ మంద వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నల్లగొండ

పంటల సాగును ముందుకు తీసుకురావాలి

- ప్రకృతి వైపరీత్యాల నుండి బయట పడేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం
- తుఫాన్‌లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
- జెడ్పీ సర్వ సభ్య సమావేశంలో మంత్రి జగదీశ్‌రెడ్డి
- పీఏ.పల్లి జెడ్పీటీసీ, దేవరకొండ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం

పంటల సాగును ముందుకు తీస్కురావడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల నుండి రైతాంగాన్ని కాపాడుకునేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సంచలాత్మక నిర్ణయం గైకొన్నారని ఆయన వెల్లడించారు. శనివారం నిర్వహించిన నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మే మాసాంతానికి మొదటి పంట, నవంబర్ చివరికి రెండో పంటనాట్లు పూర్తికి ప్రభుత్వం సంకల్పించిదని తెలిపారు. మార్చి చివరికి ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుందంటూ వివరించారు. అందుకు అనుగుణంగా జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా సభ ఏకగ్రవంగా తీర్మానించింది.

అనంతరం సభలో పలువురు ప్రజాప్రతినిదులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో మాట్లాడగా అందుకు స్పందించిన మంత్రి జగదీశ్‌రెడ్డి తుఫాన్‌కు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ తరహాలో భారత దేశంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన మరో రాష్ట్రం ఎక్కడా లేదన్నారు. నిజం చెప్పాలి అంటే ధాన్యం కొనుగోలులో అధికారులు అభినందనీయులు అని ప్రశంసించారు. విధానాలను అమలు పరిచే బాధ్యత వరకు శాసనకర్తలకు పరిమితమని, అమలు పరిచే బాధ్యత ఖచ్చితంగా అధికారుల మీద ఉంటుందని ఆయన పేర్కన్నారు. అక్కడక్కడా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు సూచనలు చెయ్యాలని, రాద్ధాంతం చేయడం ద్వారా ప్రయోజనం ఉండదన్నారు. మొత్తంగా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతుపక్షపాతిగా పేరొందిన నేత కేసీఆర్ అని కితాబిచ్చారు. ప్రతీ మీడియా హౌస్ కు ఓ ఎజెండా ఉందని చెప్పారు. జరుగుతున్న దానిని జరగ లేదని చెప్పేందుకు ఆ మీడియా హౌస్‌లు పోటీ పడుతున్నాయన్నారు. అభివృద్ధి యిష్టం లేని పత్రికలు ఈ తరహా ప్రచారానికి పూనుకున్నరాని ఆయన మండిపడ్డారు. ఇన్నేండ్ల నుండి రైతాంగం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. అటువంటి ట్రాప్ లో ఏ ఒక్కరూ పడొద్దని ఆయన ప్రజా ప్రతినిధులకు ఉద్బోధించారు. ఈ తరహా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజా ప్రతినిధిగా అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక శాసన సభ్యుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి తోడ్పాటు అందించాలని కోరారు. మీడియా హౌస్‌ల ప్రచారానికి స్పందించాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని ఆయన ప్రజా ప్రతినిధులకు తేల్చి చెప్పారు.జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర నాయక్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ కాంతమ్మ, వివిధ మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి



పీఏ.పల్లి మండలంలో కోదండపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని బస్తాలలో నింపి లారీకి ఎత్తకపోవడంతో బస్తాల్లో నింపిన ధాన్యం మొలకెత్తాయి. దీనికి తోడుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముడుపులు చెల్లిస్తేనే వారి ధాన్యాన్ని మొదట కొనుగోలు చేస్తున్నారు. దీనిపై స్పందించిన మంత్రి ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారా అని జడ్పీటీసీని అడిగిన సందర్భంలో కొనుగోలు కేంద్రాల వద్ద ఎమ్మెల్యేను కూడా రైతులు అడ్డుకున్నారని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై దేవరకొండ ఎమ్మెల్యే, జెడ్పిటిసి మధ్య వాగ్వాదం జరిగింది.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి జెడ్పీటీసీకి లేదు
దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌నాయక్



ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి జెడ్పీటీసీకి లేదన్నారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నాను. రాజకీయ దురుద్దేశంతోనే జెడ్పీటీసీ మాట్లాడింది. ప్రజల మధ్యలో ఉండకుండా హైదరాబాదులో ఉండే జెడ్పీటీసీ రైతుల సమస్యలు ఎలా తెలుస్తాయి.

ఆరోగ్యానికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

- కలెక్టర్ పమేలా సత్పతి
- పుట్టపాక గ్రామంలో ప్రపంచ ఆరోగ్య పరిశుభ్రత దినోత్సవం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మంచి ఆరోగ్యానికి వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ మహిళల కోసం ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఎఫ్ ఎల్ఓ) హైదరాబాద్ వారి సహకారంతో స్పెషలిస్టులతో కూడిన వైద్యులతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా 800ల శానిటరీ ప్యాడ్‌లు, రెండు మొబైల్ టాయిలెట్లు, శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మెషిన్, ఇన్సినరేటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పుట్టపాక గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. మంచి ఋతు పరిశుభ్రత నిర్వహణ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పీరియడ్స్ సమయంలో సౌకర్యవంతంగా ఉండటానికి సహాయపడతాయన్నారు. ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.జిల్లాలో ప్రతి మంగళవారం రెండు చోట్ల ఒకరోజు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్వో ప్రతినిధి రీతూ షా మాట్లాడుతూ 'ఫ్లో యొక్క సుస్థిర ఆరోగ్యం అనే అంశం కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు.ఇంతకుముందు పుట్టపాక గ్రామాన్ని చాలాసార్లు సందర్శించినట్లు చెప్పారు.ఇక్కడ తయారయ్యే చీరలకు ప్రత్యేకత ఉందన్నారు. చీర , టై డై శైలికి ప్రసిద్ధి చెందిందన్నారు. పుట్టపాక గ్రామం తెలియా రుమాల్, చేతి రుమాలకు కూడా ప్రసిద్ధి చెందిందన్నారు. అదృశ్యమై పోతున్న క్రాఫ్ట్‌ను ప్రోత్సహించడానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.పుట్టపాక గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు రీతూ షా ప్రకటించారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గ్రామంలోని పాఠశాలకు చెందిన కావ్యశ్రీ, గజం వైష్ణవి, తరుణ్‌కుమార్ ముగ్గురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఓ సభ్యురాలు సీతారెడ్డి,డాక్టర్ శ్వేతా అగర్వాల్,సర్పంచ్ సామల భాస్కర్,డి. రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం 28 మే 2023



ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండరూరల్

నల్లగొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన చింత సాయమ్మ అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆమె మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లి రామరాజుయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిరి చైతన్య, అల్లి శ్రీశైలం, బొడ్డు శ్రావణ్, సైదులు, కిట్టు, శివ, ప్రసాద్, నాగరాజు, మేడి వెంకన్న, ఎల్లయ్య, మల్లయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షులుగా శేఖర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



బహుజన సమాజ్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులుగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన గ్యార శేఖర్ ఎన్నికైనట్లు బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ శనివారం తెలిపారు. గద్దపాటి రమేష్ మాట్లాడుతూ గత కొంతకాలం నుండి చిట్యాల మండలంలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తున్నందుకుగాను ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం బీఎస్పీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన గ్యార శేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను నియమించిన జిల్లా, నియోజకవర్గ ఇన్‌చార్జి, నియోజకవర్గ అధ్యక్షులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బకాయి బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి

- మౌలిక వసతులు కల్పించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి ఉన్న బిల్లులను, గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా కమిటీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే. కరీమున్నీసా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధ్యాహ్నం భోజన కార్మికులు అనేక సంవత్సరాల నుంచి కష్టనష్టాలను భరిస్తూ ప్రభుత్వం తమ కష్టాలను ఏనాడైనా గుర్తిస్తుందని పని చేస్తూ ఉంటే కార్మికులకు సుమారుగా నాలుగు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉండడం వలన అప్పులు తెచ్చిన దగ్గర ఒత్తిడి పెరుగుతుండడం వలన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే పెండింగ్ బకాయి బిల్లులు, వేతనాలు పెంచిన వేతనంతో కలిపి చెల్లించాలన్నారు. పథకం ప్రారంభంలో ఇచ్చిన వంట పాత్రలు పలుచ భారాయని, తక్షణమే వంట పాత్రలు వంట షెడ్లు లేని చోట షెడ్లు నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జ్ పెంచి ఒక్కొక్క విద్యార్థికి స్లాబ్ రేటు 20 రూపాయలు చొప్పున నిర్ణయించి ఇవ్వాలని, కార్మికులకు కాటన్ దుస్తులు ఇవ్వాలని, కోడిగుడ్లు అంగన్వాడి కేంద్రాల మాదిరి ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని, వంటగ్యాస్ వంటకు సరిపడ పూర్తిగా ఉచితంగా సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను మరియు ఇతర ప్రజాసంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులపై అధికారులను పలుమార్లు కలిసినప్పటికీని బిల్లులు పెండింగ్‌లో లేవని ఫిబ్రవరి వరకు చెల్లింపులు జరిగినాయని అధికారులు తప్పుడు సమాచారం చెప్తున్నారని ఆరోపించారు. తక్షణమే రావలసిన బకాయిలను చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి కిన్నెర సైదమ్మ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి ఆండాలు, ఏకుల మహేశ్వరి, బొజ్జ అలివేలు, సుక్క సైదమ్మ, కొనగోని పద్మ, పంగరెక్క రుతు, చెరుకుపల్లి సత్తెమ్మ, నల్ల వెంకటమ్మ, జాకటి లక్ష్మి, పల్లె సైదమ్మ, వంగూరి రేణుక, దారమళ్ళ స్వప్న, చెడుపల్లి కౌసల్య, పోలగాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు రూ.19వేల వేతనం అమలు చేయాలి

- లేదంటే నిరవధిక సమ్మె తప్పదు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నల్లగొండ

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్‌కు పీఆర్సీ సిఫార్సులకు అనుగుణంగా జీవో నెంబర్ 60 ప్రకారం రూ.19 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె తప్పదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా సదస్సు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం మంచినీరు, వీధిలైట్ల నిర్వహణ పన్నుల వసూలు తదితర పనులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను తక్కువ వేతనాలతో పని చేయించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ ప్రకారం అందరికీ వేతనాలు పెంచిన ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం పోరాడిన తర్వాత రూ.1000 పెంచడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించాడు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయకుండా, పది లక్షల బీమా సౌకర్యం కల్పించకుండా పర్మినెంట్ మాట ఎత్తకుండా ఎక్కడి సమస్యలు అక్కడే పెట్టి వేయి రూపాయలు వేతనం పెంచి మోసం చేయాలని చూస్తుందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో అనేక పంచాయతీలలో నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా కార్మికులను పస్తులు ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన బడ్జెట్ సర్పంచులు సొంత అవసరాలకు వాడుకొని కార్మికుల కడుపు కాలుస్తున్నారని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జేఏసీ రాష్ట్ర కమిటీఈ నెల 29, 30 తేదీలలో కార్యదర్శులకు వినతి పత్రాలు, జూన్ 1న ఎంపీడీవో ధర్నా, జూన్ 2 నుండి 10 వరకు మంత్రులు, ఎమ్మెల్యేలకు సామూహిక రాయబారాలు, జూన్ 12న కలెక్టరేట్ ముట్టడి అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే జూన్19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పీ.అంజయ్య, ఏర్పుల సైదులు, ఎం.రమేష్, పీ.సర్వయ్య, రెడ్డిమల్ల యాదగిరి, ఇరిగి ఎల్లేష్, .జీ. గంగారాం, సిహెచ్. రమేష్, వెంకన్న, నరేష్ బాలమ్మ, పెద్దమ్మ, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.

వల్లభాపురంలో ఎమ్మెల్యే చిరుమర్తి మార్నింగ్ వాక్

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని వల్లభాపురం గ్రామంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు వీధుల్లో పర్యటించి పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించారు. ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రెయినేజి నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలపడంతో తక్షణమే బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని దళిత బంధు లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆర్థిక సంపాదన గురించి తెలుసుకున్నారు. దళిత బంధు మంజూరు చేసిన సీఎం కెసిఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నోముల కేశవరాజు, ఏకుల విజయ్ కుమార్, మురారి శెట్టి కృష్ణమూర్తి, మాధ లక్ష్మీనారాయణ, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం

మండలంలోని పాలెం గ్రామంలో జూన్ 3, 4, 5 తేదీలలో జరిగే నాభి శిలా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఆహ్వానిస్తూ గ్రామ సర్పంచ్ ఏకుల కవిత విజయ్ కుమార్ ఆహ్వానాన్ని అందించారు. ఆహ్వానాన్ని అందించిన వారిలో ఉప సర్పంచ్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవ రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు నాగెల్లి వెంకటయ్య, మాచర్ల స్వామి, నోముల మనోహర్ ఉన్నారు.

12 పాఠ్యపుస్తకాలు అందిస్తాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



జూన్ 12 లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాం అందించినున్నట్లు మండల విద్యాధికారి బాలాజీనాయక్ తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మార్సీలో శనివారం పాఠ్యపుస్తకాలను ఆయన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు ప్రతి విద్యార్థికి ఉచిత నోట్ బుక్కులు కూడా అందిస్తుందని, పాఠశాల పున ప్రారంభం నాటికి విద్యార్థులకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం సిద్ధం అవుతున్నాయని, జూన్ మొదటి వారంలో విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా లభించే సదుపాయాలను వినియోగించుకుని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శిరీష, ఎంఆర్‌సి కార్యాలయ సిబ్బంది నిరంజన్, నాగేందర్, గోవర్ధన చారి ,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బూటకపు మాటలతో మోసం

- అభివృద్ధి జరిగిందనడం అవాస్తవం
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



బూటకపు, మోసపూరిత మాటలతో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ ఆరోపించారు. శనివారం స్థానిక రాజీ భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భాస్కరరావు అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పడం అవాస్తవమన్నారు. అవన్నీ అంకెల గారడిగానే ఉన్నాయని, సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ విఫలమయ్యారని విమర్శించారు. కనీస అవసరాలను గుర్తించలేని నాయకులు ప్రజాపతినిధులుగా ఉండడం దురదృష్టకరమన్నారు. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు చెప్పుకుంటున్నారే తప్ప అందులో వాస్తవం లేదన్నారు. అభివృద్ధి పనులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోచుకు తింటున్నారని ఆరోపించారు. సోనియా దయ వల్లనే తెలంగాణ వచ్చిందని దాని ఫలితంగానే ముఖ్యమంత్రి మంత్రుల పదవులు అనుభవిస్తున్నారని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. సమస్యలపై నిలదీసేందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమైతే అక్రమ కేసులు బలాయించి అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించాలని వాపోయారు. కమీషన్ల కోసం పార్టీలు మారిన విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, సిద్దునాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

- స్టడీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణ పరిధి పెరిగి అభివృద్ధి చెందుతుందని అందుకు అనుగుణంగా విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో స్టడీ సెంటర్‌ను ప్రారంభించుకున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండ మహిళా ప్రాంగణం సముదాయంలో డీపీఆర్సీ సెంటర్‌లో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణ గ్రామీణ యువతి, యువకుల అవసరానికి అనుగుణంగా పై చదువులకు ఉపయోగపడే విధంగా ఈ అధ్యయన కేంద్రం నిలవాలన్నారు. స్టడీ సెంటర్ వినియోగించుకోవడానికి వచ్చిన యువతి, యువకులకు, చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సుదూర ప్రాంతాల నుండి కళాశాలలకు వచ్చే విద్యార్థులకు అన్ని రకాలైన పుస్తకాలు స్టడీ మెటీరియల్ ఈ కేంద్రంలో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఉద్యోగ నోటిఫికేషన్ వెలుబడగానే కోచింగ్ సెంటర్లకు వెళుతున్నారు. అది ఖర్చుతో కూడిన భారం కనుక ఆ భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయిలో గ్రంథాలయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడకుండా పోటీ పరీక్షల కోసం ఈ స్టడీ సెంటర్‌ను నిరంతరం కొనసాగిస్తామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీకు ఇంకా ఏమైనా పుస్తకాలు కావాలంటే వెంటనే ఇండెంటును జిల్లా పరిషత్ సీఈఓకు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్ర నాయక్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, జెడ్పీ వైస్ ఛైర్మెన్ ఇరిగి పెద్దులు, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మున్సిపల్ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలో 7 వ వార్డుకి చెందిన జిట్ట అంజమ్మ, జోగు లక్ష్మమ్మ ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా శనివారం వారి కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు జిట్ట బొందెయ్య, జిట్ట చంద్రకాంత్, జగిని బిక్షంరెడ్డి, పోలేపెల్లి సత్యనారాయణ, చిత్రగంటి నాగరాజు, పాల పరమేష్, యూత్ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దోస్త్‌లో నూతన కోర్సులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్థానిక ఎన్జీ కళాశాలలో విద్యా సంవత్సరం 2023 కు సంబంధించి బీఎస్సీ ఆనర్స్ కంప్యూటర్ సైన్స్, బీసీఏ నూతన కోర్సులను ప్రవేశపెట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గణ శ్యామ్ తెలిపారు. శనివారం ఎన్జీ కళాశాలలో నూతన కోర్స్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు మాట్లాడుతూ బీఎస్సీ హానర్స్ కంప్యూటర్ సైన్స్ 60 సీట్లు, బీసీఏ బ్యాచ్లర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ 60, మొత్తం అన్ని కోర్సులలో 1,620 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా బీఎస్సీ ఫిజికల్ సైన్స్ 360 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 360 సీట్లు, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ టాక్సేషన్‌లో 420, బీఏలో 240 సీట్లు, బీబీఏ లో 120 సీట్లు, బీసీఏ బ్యాచ్లర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ 60 సీట్లుఅందుబాటులో ఉన్నాయని, ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు దోస్త్ 2023లో dost.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



ఐకేపీ వీఓఏల వంటా వార్పు

నవతెలంగాణ-పెద్దవూర

ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 42 రోజుకు చేరింది. సమ్మెవద్దనే వంటా వార్పు చేసుకొని అక్కడే తింటున్నారు. ఈ సందర్భంగా వీఓఏల జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య మాట్లాడారు. ఐకేపీ వీఓఏల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాయిని లక్ష్మి, గౌరవ అధ్యక్షులు తరి బిక్షమయ్య, ధనలక్ష్మి, సత్యనారాయణ, రామావత్ బికోజి, పులిమాల రాజేందర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

'తాటాకు చప్పుళ్లకు భయపడను'

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని తాటికల్ రోడ్డులో తనకు చెందిన పెట్రోల్ బంకును తగలబెట్టాలన్న ఉద్దేశంతో బంకు వెనుక ఉన్న జమ్మికి నిప్పు పెట్టడం పిరికిపంద చర్య అని, తాటాకు చప్పులకు భయపడనని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శనివారం జమ్మి వెనక నిప్పు పెట్టిన ప్రదేశాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం రాత్రి సుమారు ఏడు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు జమ్మికి నిప్పు పెట్టడం వల్ల గాలికి మంటలు చెలరేగాయి. అర్ధరాత్రి వరకు మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యువకులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో రాజకీయాలకు వచ్చిన తనను రాజకీయంగా ఎదుర్కోవాలి గాని ఇలా ఆస్తులను ధ్వంసం చేయాలని చూస్తే అది అవివేకం అన్నారు. ప్రశ్నించే గొంతుకగా ప్రజల కోసం ఎవరినైనా ప్రశ్నిస్తానని, తాటాకు చప్పులకు భయపడనన్నారు. దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ. యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక సతీష్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, దైద సురేష్, నల్గొండ మహేష్, నల్గొండ సాయి, గాదె రామ్ చంద్రయ్య, పందిరి సతీష్ పాల్గొన్నారు.

31న చెరువుగట్టు హుండీ లెక్కింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గట్టు కింద అమ్మవారి ఆలయంలో, గట్టుపైన భక్తులు సమర్పించిన కానుకల హుండీని ఈనెల 31న లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.నవీన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



పిచ్చిరెడ్డికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మరో రెండు సంవత్సరాల కాలం పాటు నియమితులైన మోతే పిచ్చిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చేరుకు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శంభులింగం, ప్రధాన కార్యదర్శి నాగయ్య ఉపాధ్యక్షుడు సురేష్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు లింగయ్యగౌడ్, కోశాధికారి వెంకన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం ఎత్తివేసేందుకు కేంద్రం కుట్ర

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-వేములపల్లి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సలుకునూరు, రావులపెంట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హమి చట్టాన్ని పరిరక్షించాలన్నరు. గత ఎనిమిది ఏండ్లుగా కేంద్ర బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తు పథకాన్ని నీరుగారిస్తున్నారని, దేశ వ్యాప్తంగా 20 కొట్ల మంది దళితులు, 18 కోట్ల మంది గిరిజనులు ఉపాధి హమి పనివల్ల ఆత్మ గౌరవంతో బతకాడాన్ని బీజేపీ జీర్ణించుకోవడం లేదన్నారు. కూలీలు చేసిన పనికి వారం రోజులలో చెల్లించాల్సిన వెతనాలు ఆరు నెలలైన వెతనాలు చెల్లించకుండ శ్రమ దొపిడికి పాల్పడుతున్నారన్నారని ఆరోపించారు. సమ్మర్ అలవెన్స్ చెల్లించడం లెదన్నారు. పట్టణ పేదలకు ఉపాది హమి పని కల్పించాలని డిమాండ్ చేశారు. పని అమలౌతున్న గ్రామాలను కొత్తగా నగర పంచాయితీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లలో కలిపి పట్టణం పేరుతో కూలీలకు పనిని రాష్ట్ర ప్రభుత్వం పెట్టడం లేదు. పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలనే సోయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. చేసిన పనికి చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా అరకొర ఇస్తున్నారని, కేరళలోని వామపక్ష ప్రభుత్వ మాదిరి పట్టణ పేదలకు ఉపాధి పనులు పెట్టాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులలో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని చట్టంలో ఉన్న డైరెక్షన్‌ను అమలు చేయాలంటే కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ 2.64 లక్షల కోట్లు కేటాయించాలని ప్రజాసంఘాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. పని ప్రదేశంలో ఉదయం 7 గంటలకు సాయంత్రం ఐదు గంటలకు రెండుసార్లు ఫోటోలు దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని చెప్పడం సరైన కాదన్నారు. మరోక వైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యూబిక్ మీటర్ల కొలతల పేరుతో చేసిన పనికి చట్ట ప్రకారం రూ.272 వేతనాలు చెల్లించకుండా కోత విధిస్తున్నరన్నరు. చట్ట ప్రకారం వారం వారం బ్లా ఫాం, పేస్లిప్పు ఇవ్వడం లేదన్నారు. అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ 5న చేపట్టే కలెక్టర్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి, సరోజ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అంకెపాక సైదులు, మండల అధ్యక్షులు మారయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు జనార్ధన్, సతీష్, సంఘం నాయకులు శీలం లింగయ్య, నక్క పెద్ద వెంకటయ్య, పిట్టల జానయ్య, సీమల పద్మ, పశువుల మంగమ్మ, దొంతి రెడ్డి పుష్ప, వల్లపు దాసు పాపమ్మ తుపాకుల రాజు, దూదిమట్ల సరిత, గడ్డం సైదులు తదితరులు పాల్గొన్నారు.

3 నుండి ఎస్సీ వర్గీకరణ సాధన సభలు

- జూలైలో లక్షలాది మాదిగలతో ఛలో హైదరాబాద్
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం కీలక దశకు చేరుకుందని, ఈ సమయంలో మాదిగ జాతిని అంతిమ యుద్ధానికి సిద్ధం చేయడం కోసం జూన్ 3 నుండి 12 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాలో ఎస్సీ వర్గీకరణ సాధన సభలను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ తెలిపారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా సమీక్ష సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయ పార్టీలన్నీ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉపయోగించుకొని, మాదిగల ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయే తప్ప పార్లమెంట్‌లో బిల్లు పెట్టి సమస్య పరిష్కారం చేయడం లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చేంత వరకు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి తీరా అధికారంలోకి రాగానే వర్గీకరణను విస్మరిస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ అంశం మీదనే మాదిగలు ఓట్లు వేస్తారని స్పష్టం చేశారు. వర్గీకరణ చేయకపోతే మాదిగలే సొంతంగా రాజకీయ బరిలోకి దిగుతారని, తమ ఓట్లు తమకే వేసుకునేలా ముందుకు సాగాలన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికై రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాల్లో మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ సభల్లో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభల అనంతరం జూలై లో లక్షలాది మంది మాదిగ ప్రజలతో హైదరాబాద్‌లో మహెూత్తరమైన మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభల విజయవంతం కోసం గ్రామాలకు వెళ్లి నూతన కమిటీలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, వివిధ మండలాల అధ్యక్షులు సంధాల శంభయ్య మాదిగ, పందిరి రమేష్ మాదిగ, గ్యార శ్రీనివాస్ మాదిగ, నాయకులు సంద్ర నాగరాజు మాదిగ, కత్తుల సన్నీ మాదిగ, బండి శేషగిరి మాదిగ, పోలె చిరంజీవి మాదిగ, ఆకారపు చంటి మాదిగ, నర్సింహ్మ మాదిగ, వంగూరి బన్నీ మాదిగ, దుబ్బ సంజీవ మాదిగ, కిన్నెర విఘ్నాన్ మాదిగ, రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ నిబంధనలను ఉల్లంఘిస్తే సహించేది లేదు

- జడ్పీ సమావేశంలో అక్రమ నిర్మాణాల అంశం లేవనెత్తిన జెడ్పీటీసీ
- అసైన్డ్ భూమిలో కమర్షియల్ నిర్మాణ కట్టడాలు చట్టరీత్యా నేరం
- నవతెలంగాణ వరుస కథనాలకు స్పందించిన జెడ్పీటీసీ, తహసీల్దార్



నవతెలంగాణ-మునుగోడు

వ్యవసాయ భూములను వ్యవసాయతర భూములుగా మార్చేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని మునుగోడు తహసీల్దార్ వై.కృష్ణారెడ్డి హెచ్చరించారు. నవతెలంగాణలో వరుసగా వచ్చిన కథనాలకు శనివారం తహసీల్దార్ స్పందించి మండల కేంద్రంలోని చండూర్ రోడ్‌లో గల సర్వే నంబర్ 78లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అసైన్డ్ భూమి వ్యవసాయ అవసరాలకు ఉపయోగించాలి తప్ప అమ్మడం, కొనడంతోపాటు అసైన్డ్ భూమిలో వ్యవసాయేతర పనులకు ఉపయోగించడం చట్టరీత్య నేరమని తెలిపారు. నిరుపేద రైతులకు వ్యవసాయ సాగు కోసం ఇచ్చిన భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఫంక్షన్ హాల్ నిర్వాహకుడికి నోటీసులు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అనుమతులు లేకుండా ఫంక్షనల్ నిర్మాణం చేసిన భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని తెలిపారు.

జడ్పీ సమావేశంలో అక్రమ నిర్మాణాల అంశం లేవనెత్తిన జెడ్పీటీసీ



జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో నవతెలంగాణ పత్రికలో అసైన్డ్ భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మాణం అని ప్రచురితమైన ప్రత్యేక కథనంపై మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూపారాణి రవి ముదిరాజ్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని చండూర్ రోడ్‌లో గల సర్వేనెంబర్ 78 లోని అసైన్డ్ భూమిలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులు పూర్తవుతున్న దశకు వచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా అడ్డదారుల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అసైన్డ్ భూమిని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ సమావేశంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

పారిశుధ్య పనుల పరిశీలన

నవతెలంగాణ- తిరుమలగిరి



పట్టణకేంద్రంలోని 14వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను శనివారం మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 14 వార్డ్ ఇన్‌చార్జి మహేశ్వరం సందీప్ నేత, విగ్నేష్, యాకూబ్ రెడ్డి, మరియు తిరుమలగిరి మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

ఆదివారం 28 మే2023

గడ్డివాములు దగ్ధం

నవతెలంగాణ -తుంగతుర్తి

మంటలంటుకొని గడ్డివాములు దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం సమయంలో జరిగింది. మధ్యాహ్న సమయంలో పొలంలో ఉన్న గడ్డికి నిప్పు పెట్టగా మంటలు లేచి పక్కనే ఉన్న పొలం రైతులు మీరా సాబ్, ఎస్ కే.అలీతో పాటు పలువురికి చెందిన గడ్డివాములు మోటార్లు పైపులు దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా ఫైర్ ఇంజన్ వచ్చి, మంటల్లో కాలుతున్న గడ్డివాములను చల్లార్చారు. లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు

నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను వెంటనే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు డిమాండ్ చేశారు.ప్రమోషన్లు చేపట్టాలని ఇందిరాపార్కు వద్ద ఉపాధ్యా ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావంగా శనివారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ఎనిమిదేండ్లుగా ఉపాధ్యాయుల కు పదోన్నతులు లేవని ఐదు సంవత్సరాలుగా



బదిలీలు లేవని రాములు అన్నారు. కావున వెంటనే ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయాలని, మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలనుచేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య , కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్. కె.సయ్యద్, వీరారెడ్డి, బండి పాపిరెడ్డి, బి.ఆడమ్, మండల బాధ్యులు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పల్లె. అనిల్ కుమార్,ఆర్.శ్రీను, యరగాని. లింగయ్య బండ్ల రమేష్, ఏలే సీనయ్య, ఎస్.సైదా,ఎస్ అంజయ్య,ఎల్. ఆనంద్ కిషోర్, ఎం. చిత్తరంజన్, రాంజీ, బి శ్రీనివాస్, ఎం.యాదయ్య, చంద్రునాయక్, ఆంజనేయులు,డి.పద్మ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుండాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



స్వచ్ఛంద సంస్థలు సమాజసేవలో ముందుండాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని నయానగర్‌లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపుని ఇస్తుందన్నారు. వాసవి క్లబ్ సామాజిక సేవలు విస్తృతపరచాలన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అనే నాడునిని స్వచ్ఛంద సంస్థలు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. వీధుల్లో పలు కూడళ్లలో సిమెంట్ బెంచీ ల ఏర్పాటు వృద్ధులు, వికలాంగులు గర్భిణీలు కొంతసేపు విశ్రాంతి తీసుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యబాబు, టౌన్ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు డాక్టర్ బ్రహ్మం, ఒంటిపులి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, కోశాధికారి వెంపటి ప్రసాద్, జగిని ప్రసాద్, జిల్లా ఇన్‌చార్జి ఎర్ర శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే ఎస్ఐను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ- అర్వపల్లి

ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు కట్టించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదవారికి ఇవ్వాలని భూ పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకుడు మట్టిపల్లి సైదులు పై అక్రమ దాడి చేసిన ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని ఎం సి పి ఐ యు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఈదుల వీర పాపయ్య అన్నారు డిమాండ్ చేస్తుంది మీకు ఇచ్చిన అధికారం దుర్యోగం చేస్తూ పేదల కోసం పోరాటం చేస్తున్న ఓ నాయకుడిపై అసభ్యంగా ప్రవర్తించిన అధికారిని వెంటనే ప్రభుత్వ స్పందించి వెంటనే సస్పెండ్ చేయాల్సిందిగా అతనికి కఠిన శిక్ష విధించాల్సిందిగా ఎంసిపిఐ యు తుంగతుర్తి డివిజన్ డిమాండ్ చేస్తుంది తక్షణమే సస్పెండ్ చేయని యెడల సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు. చేస్తామని అతన్ని సస్పెండ్ చేసిందాకా సహించేది లేదని ఉన్నారు ఆయన వెంట ఎం సిపిఐ నాయకులు ఉన్నారు..



సూర్యాపేట:మోతే మండలం విభళా పురం గ్రామంలో శుక్రవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని అర్హులైన పేదలకు డబుల్ బెడ్లు ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం నాయకులు గోపాల్ రెడ్డి పైన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పైన పోలీసులు దాడి చేయటాన్ని ప్రజలందరూ ఖండించాలని బాధ్యులపై చర్య తీసుకోవాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విబలాపురం గ్రామంలో లబ్దిదారుల ఎంపిక అధికారులు ఏకపక్షంగా చేశారని అర్హులైన పేదలకు అందటం లేదని లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకూడదని వీరబోయిన రవి అన్నారు. సామరస్యంగా ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పైన పోలీసులు దాడి చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహం తోనే పోలీసులు దాడికి పాల్పడ్డారనిమర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పైన పెట్టిన అక్రమ కేసును ఎత్తు వేయాలని అర్హులైన పేదల లిస్టు ఫైనల్ చేసి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంచుగొట్ల శ్రీనివాస్ ,సూర్యాపేట పట్టణ కార్యదర్శి గోపనబోయిన రవి, జిల్లా నాయకులు చింతల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల :శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రజలపై పోలీసులు దాడి చేయడాన్ని కాంగ్రెస్‌మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వీరబోయిన మహేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోతె మండలం విభలాపురం గ్రామంలో మొదట ప్రభుత్వ అధికారులు ఎంపిక చేసిన లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించకుండా స్థానిక అధికార పార్టీ నాయకులు ఎంపిక చేసిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులుపై ,మహిళలల పై దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐ మహేష్‌ను తక్షణమే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని డిమాండ్‌చేశారు.

తిరుమలగిరి:వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు పై పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించాలని, ఎస్ఐని విధుల నుండి తొలగించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మోతె మండలం విభాల పురం గ్రామంల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని పోరాటం చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం మట్టిపల్లి సైదులు పై , అక్కడికి వచ్చినటువంటి లబ్దిదారులను పోలీసులు మరియు ఎస్ఐ కర్రలతో కొట్టి వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టిన ఎస్సైని విధులు నుండి తక్షణమే తొలగించాలన్నారు. ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, ఇంటికో జాబ్ ఇస్తామని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని మరి ఎన్నో వాగ్దానాలు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ వారి వాగ్దానాలు అమలు చేయడంలేదన్నారు. పేదల కోసం పోరాటం చేస్తున్న నాయకులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని డిమాండ్‌చేశారు.

నూతనకల్: మోతె మండలం విభళ పురం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ రెడ్డి, నాయకుల పైన పోలీసులు మూకమ్మడిగా దాడి చేయటాన్ని ప్రజలందరూ.ఖండించాలని బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపికలో అధికారులు ఏకపక్షంగా చేశారని అర్హులైన పేదలకు అందడం లేదన్నారు. లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు .స్థానిక బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహం తోనే పోలీసులు దాడికి పాల్పడ్డారన్నారు. సీపీఐ(ఎం) నాయకుల పైన పెట్టిన అక్రమ కేసును ఎత్తు వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు సామ సురేందర్ రెడ్డి, బొజ్జ శీను ,నగేష్ రెడ్డి, అంజపల్లి లక్ష్మయ్య, లింగయ్య, రవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మోతె : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పై మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డిపై జరిగిన దాడిని నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వీరబోయిన మహేష్ యాదవ్ శనివారం వేరువేరు ప్రకటనలో ఖండించారు శనివారం వారు వేరువేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అక్రమాలపై అవినీతిపై పేదలకు మద్దతుగా నిలిచిన నాయకులపై పేదల లబ్దిదారు లైన మహిళలపై ఎస్సై మహేష్ దాడి నీచమైందన్నారు వెంటనే పై అధికారులు జోక్యం చేసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా వేరువేరు రూపాలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

లారీల కొరతను తీర్చి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న

నవతెలంగాణ -నూతనకల్

ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న లారీల కొరతను తీర్చి వెంటనే కొనుగోళ్లను వేగవంతం చేయాలని వైఎస్సార్ టీపీరాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం పండించడానికి నాలుగు నెలల సమయం పడితే అమ్ముకోవడానికి సుమారు రెండు నెలలు సమయం పడుతుందన్నారు .అధికారులు ప్రజాప్రతినిధులు ఇసుకను అక్రమంగా తరలించేందుకు ఉపయోగించే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించి ధాన్యపు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పైలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకంలో తెచ్చిన తిరుమలగిరి మండల దళితుల దగ్గర నుండి అవినీతికి పాల్పడారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో స్థానికులకు అవకాశం ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి ఓటర్లు సహకరించాలని కోరారు.అనంతరం. మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఇరుగు శ్రీనును పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల నాగన్న యాదవ్ ,మండలం అధ్యక్షుడు ముత్యం రవి గౌడ్ మేకల నాగన్న సాంబయ్య నాయుడు. వెలుగు అంజయ్య సంద వెంకన్న గాజుల సురేందర్. రవి ఏపూరి యాకన్న చింతకుంట్ల పరమేష్ దిలీప్ నాయుడు మహేష్ ప్రేమ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

బీసీల కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇవ్వాలి



నవతెలంగాణ -తిరుమలగిరి

బీసీల కుటుంబాలకు దళితబంధులాగా బీసీ బంధు రూ.10లక్షలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాలవుతున్నందున రాజకీయ అధికారం కోసం, బీసీల ఓట్ల కోసం కులవృత్తులు చేసుకునే వారికి రూ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్లు దగ్గర పడగానే బీసీలోని కొన్ని కులాలకు బర్లు, చేపలు, గొర్రెలు, కుల వృత్తులకు లక్ష ఇస్తామని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఇవ్వని రుణాలు ఇప్పుడు ఇస్తామని ప్రకటించడం అంటే బీసీల ఓట్ల కోసమేనని అన్నారు. ప్రభుత్వం తక్షణమే 10 లక్షల రూపాయలు ఒకేసారి 70 లక్షల కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసాని శ్యామ్ యాదవ్, అంబటి మహేష్ గౌడ్, శీల ఉపేందర్ గౌడ్, వంగరి బ్రహ్మం, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, దాదర్ పోయిన తరుణ్, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్‌రెడ్డి సేవలు మరువలేనివి

- రాష్ట్ర ఐఎన్టీయూసీ కార్యదర్శి యరగానీ నాగన్నగౌడ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీపీఐ(ఎం) నేత పులిచింతల వెంకట్‌రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలు మరువలేనివని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ యరగాని నాగన్నగౌడ్ తెలిపారు. శనివారం వెంకట్‌రెడ్డి మృతదేమానికి ఆయన పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీటీసీగాను రైతు సంఘం నాయకుడుగా పలు అఖిలపక్ష సమావేశాలలో పాల్గొని రైతుల సమస్యపై చర్చించిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో కమిషనర్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.వెంకటేశ్వర్లుకు శనివారం సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హుజూర్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, పట్టణంలో ఉన్న సమస్యలను అందరి సహకారంతో పరిష్కారం చేస్తానన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయ నాయుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, మండల బీసీ సంఘం అధ్యక్షులు గడ్డం అంజియాదవ్, పట్టణ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గూడెపు దీప, శ్రీపాద అర్చన దేవి, కోలపాటి వెంకటేశ్వర్లు, శిల్పా శ్రీను, చేపూరి నరసింహా చారి, కొట్టు శేఖర్, మేకల వెంకటేశ్వర్లు, సిరం శెట్టి గోపి, శెట్టి శ్రీనివాస్, సైదులు, నామిని చంద్రశేఖర్, కొండ బాలకృష్ణ, బ్రహ్మాచారి, బండి నాగేశ్వరావు, రాళ్ల బండి రామారావు, ఆవులపాటి లక్ష్మయ్య గండు నరసయ్య, కోటి శేఖర్, లక్ష్మణ్, మోదాల ప్రసాద్, బండారు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకులకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



అఖిలపక్ష కమిటీ నాయకులకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బేషరతుగా క్షమాపణ చెప్పేంతవరకు తమ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుయెల్సోజు నరేష్, ధర్మ సమాజ పార్టీ జిల్లా కోశాధికారి పేరాల శ్రీనివాస్, మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో అఖిలపక్ష నాయకులను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే తమకు క్షమాపణ చెప్పేంతవరకు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.మూడు రోజుల క్రితం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని నాయకులను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసన, తిరుమలగిరి పట్టణ బంద్ కు సహకరించిన ప్రజలకు, వ్యాపారులకు, వివిధ పార్టీల నాయకులకు, ప్రయాణికులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌టీపీ నాయకులు పరమేష్, సీపీఐ(ఎం) మండల నాయకుడు కడెం లింగయ్య, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి ధరావత్ సంతోష్ నాయక్ , మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు కందుకూరు శ్రీను, నాయకులు మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

' కోరికలు తీర్చే స్వామి బాల ఉగ్ర నరసింహ స్వామి'



నవతెలంగాణ-కోదాడరూరల్

కోరిన కోరికలు తీర్చే స్వామి బాలఉగ్ర నరసింహ స్వామి అని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలోని దూళ్లగుట్టపై స్వయంభుగా వెలసిన బాలఉగ్రనరసింహ స్వామిని ధర్మపత్ని రేణుకతో దర్శించుకుని ఆయన మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి ఈ ప్రాంతంలో వెలసి నిత్య పూజలు అందుకుంటున్న శుభవేళ ఈ ప్రాంతంతో పాటు లోకమంతా సస్యశ్యామలంగా విరాజిల్లేలా స్వామివారు కృప ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రవరం మాజీ సర్పంచ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన భాస్కర్, చిలుకూరు మండల జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, మండల సైదబాబు, బరపటి కోటేశ్వరరావు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బాయి, అమ్మాయి సమానమే



తిరుమలగిరి:అబ్బాయి, అమ్మాయి సమానమేనని లింగవివక్షను చూపరాదని పల్లె దవాఖాన వైద్యాధికారిణి సమత రాణి అన్నారు. మార్పు సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్ ,దళిత ఉమెన్ కలెక్టివ్ వారి సహకరంతో మండలంలోని తొండ గ్రామం లో జరిగిన లింగవివక్ష, బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహనా కార్యక్రమంలో బాలిక కమిటీలను ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు తగదని, బాలికల హక్కుల కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాలికలు ఆరోగ్యా సూత్రాలను అనుసరించాలని, శానిటరీ నాప్కిన్స్‌ను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యులు పొరెల్ల విప్లవ కుమార్, ఏఎన్ఎంలు లలిత, మాధవి పంచాయతీ కార్యదర్శి యాకూబ్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు అశ్విని, మంజుల, హేమలత ఆశాకార్యకర్తలు భద్ర, కళమ్మ, మంజుల, ఉమ కిషోరబాలికలు మనీషా, దివ్య, నవ్య, కల్యాణి, కావ్య సోనీ, ప్రవలిక, సంధ్య,బిందు తదితరులు పాల్గొన్నారు.

భూక్యా వెంకటేశ్వర్లుకు డాక్టరేట్



పెన్‌పహాడ్:మండలంలోని గూడేపుకుంట గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వర్లు శనివారం తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అధికారుల నుండి గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. కథా రచయితగా ఎన్నో కథలు రాసినందుకు గుర్తించి యూనివర్సిటీ అతనికి గౌరవ డాక్టరేట్ అవార్డు శనివారం ప్రధానం చేసింది. తమిళనాడులో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అక్కడి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కెపి మనోకరన్, డాక్టర్ జై హరిదాస్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా భూక్యా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కథా రచయితగా తాను రాస్తున్న కథలను గుర్తించి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డును బాధ్యతగా స్వీకరించి భవిష్యత్తులో మరెన్నో మంచి మంచి పల్లెటూరు, వవ్యసాయనికి సంబంధించిన కథలను రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుందరమూర్తి, డాక్టర్ గుణవంత, సినీ నటుడు డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ లక్ష్మీదేవి మంజు భార్గవి, డాక్టర్ ఏ .రమేష్, డాక్టర్ రవిచందన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం

- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య

నవతెలంగాణ -కోదాడరూరల్



కేవలం విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోగలమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం పట్టణంలోని సంఘ భవనంలో సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న ప్రతిభ కలిగిన పేద బ్రాహ్మణ విద్యార్థి మరిగంటి ఆనందికి ఆమె తండ్రి లక్ష్మణాచార్యులకు కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు కార్యవర్గం చేతుల మీదుగా రూ.10,125 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు,కార్యదర్శి యర్రంశెట్టి లక్ష్మీనరసయ్య, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రత్నం మృతి బాధాకరం

పెన్‌పహాడ్:రత్నం మృతి బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు మండాది రమేష్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన గండమళ్ళ రత్నం శుక్రవారం మధ్యాహ్నం తన నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతదేహనికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లెద్దు అశోక్, నవీన్, లింగమల్లు, బాలుమళ్ల రవియాదవ్, సోమయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం, పండ్లు పంపిణీ

చివ్వేంల: దురాజ్‌పల్లిలో గల ఆలేటి ఆటం వరల్డ్ మానసిక వికలాంగుల అనాథాశ్రమంలో శనివారం నల్లగొండ జిల్లా డిండి మండలంలోని గొనబోయినపల్లి గ్రామానికి చెందిన కొప్పు సావిత్రమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా అల్లుడు-కూతురు అంబటి శంకర్-తిరుపతమ్మ, కుమారులు బాలకృష్ణ, దేవేందర్ ల ఆధ్వర్యంలో అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన ప్రశాంత్, కలకోట్ల సుధాకర్, పొదిల సంజీవ, యలగందుల వేలాద్రి, సతీష్, గుండు యాదమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందజేత

నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ ఉపాధ్యాయురాలు దేవకి బిందు తండ్రి సుందరేషన్11వ వర్ధంతి సందర్భంగా విలక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాంకోటి తండా లోని ఛార్లెట్ హోం అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం ,నెల రోజులకు సరిపడా సరుకులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో విలక్షణ ఫౌండేషన్ అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్, నేతికండ్ల విజయ్, చిట్యాల సతీశ్, మామిడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

2023 -24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంలో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తయారీ సేవా రంగాలలో బ్యాంకు సహకారంతో యూనిట్ నెలకొల్పు అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. తయారీ రంగంలో 50 లక్షలు, సేవా రంగంలో 20 లక్షలు మించకుండా ప్రాజెక్టు నెలకొల్పొచ్చని తెలిపారు. వివరాల అర్హత ప్రమాణాలపై సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, దరఖాస్తు నిర్ణయిత ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంను సంప్రదించాలని కోరారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

యాదాద్రిభువనగిరి

ఆదివారం 28మే 2023

ఉదయశ్రీని సన్మానించిన ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన సీత ఉదయశ్రీ పదవ తరగతిలో 9.5 మార్కులు సాధించిన సందర్భంగా ఆలేరు మండలంలో శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ బహుకరించారు .ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేశం, నాయకులు సత్యనారాయణ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్

నవతెలంగాణ - భువనగిరి

గ్రంథాలయ వార్షిక బడ్జెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన పాలకమండలి సర్వసభ్య సమావేశం 2023-24 సంవత్సరం బడ్జెట్ ఖర్చుచేయుటకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10 పబ్లిక్ రీడింగ్ పనులు ప్రారంభించుటకు, గుండాల శాఖా గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించుటకు, రామన్నపేట, ఆలేరు శాఖ గ్రంథాలయాల భవనాల మరమ్మతు, కేంద్ర గ్రంథాలయమును డే బిటలైజేషన్ చేయుటకు బడ్జెట్ కేటాయించారు. ఈ సమావేశంలో వయోజన విద్య జిల్లా ఉపసంచాలకులు మమత, జిల్లా గ్రంథాలయ సంస్థ కారదర్శి సుధీర్, గ్రంథాలయ అధికారులు టి. మధుసూధన్ రెడ్డి, రుకోధర్ పాల్గొన్నారు.



పైప్ లైన్ పనులు ప్రారంభం

- ఓఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో శనివారం ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య నిధుల నుండి సుమారు రూ.3లక్షలతో పైప్ లైన్ పనులను శనివారం ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య ప్రారంభించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి ఉపాధి హామీ పనికి డబ్బులు తమ ఖాతాలో జమ అవుతుందా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేష్, వార్డు సభ్యులు గల్లేని భాస్కర్, జిన్న బాలరాజు, పాల సంఘం చైర్మెన్ ఒగ్గు బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు దుద్దుల రాజు, కర్రె చంద్రశేఖర్, బరిగే మల్లేష్, భుశోల రాము, శిఖ శేఖర్, జహంగీర్, కర్రే లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రతిభా పాటవా పోటీలు

నతెలంగాణ-చౌటుప్పల్

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి జయంతి ఉత్సవాల సందర్భంగా పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన ఆధ్వర్యంలో శనివారం పట్టణకేంద్రంలో 200మంది విద్యార్థులకు ప్రతిభాపాటవా పోటీలను నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీత కార్మిక సంక్షేమ ఆర్థిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ హాజరై ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వారు గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వారే అన్నారు. మున్సిపల్ చైర్మెన్ వేన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ చదువు అనందం కలిగించాలని సంస్కారం నేర్పించాలని,మార్కుల కోసం కాకుండా మార్పు కోసం, మనుగడ కోసం ఈ ప్రతిభాపాటవా పోటీల్లో పాల్గొనాలని అన్నారు. ఎన్‌టీఆర్ అభిమానులు 25మందిని సన్మానించారు. పాలకుర మురళీ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు వెంకటయ్య నర్సయ్య, ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు, కొంతం భాస్కర్‌రెడ్డి, బొరింగ్ జంగయ్య, సామిడి రాఘవరెడ్డి, ఎండి.హన్ను, గంగాధర్, పర్వతాలు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్‌కు స్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ శనివారం ఖమ్మంకు వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం బండి సంజయ్ పట్టణంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో బంధారపు లింగస్వామి, నందగల్ల సతీష్ ఫ్యామిలీ ఫంక్షన్‌లో పాల్గొని జతిన్ ముఖర్జి కుమారుడు చిరంజీవని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకటేశంగౌడ్, సత్యం, తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ -వలిగొండ రూరల్

ఎదుళ్లగూడెం గ్రామానికి చెందిన ఎన్ బుచ్చిరెడ్డి తండ్రి పాపి రెడ్డి కి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.2 లక్షలా 50 వేల ఎల్ఓసీ చెక్కుని లబ్దిదారునికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎదుళ్లగూడెం సర్పంచ్ బోడ పట్ల భారతమ్మ జాన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, గొల్లెపల్లి సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి, రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాదా శంకర్ గౌడ్, నోముల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

జూన్ 2 నుంచి 22 వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలు

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



జూన్ 2వ నుండి 22 వరకు 21 రోజుల పాటు జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల గురించి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల"ను జూన్ 2వ నుంచి 22వ వరకు 21 రోజులపాటు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినందున ఈ నేపథ్యంలో ఉత్సవాల రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్ ను ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ఆవిష్కరించినట్లు తెలిపారు. ఆ దిశలో బాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉత్సవాలు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతి శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి వారు పాల్గొనే స్థలం ముందుగానే తెలుసుకోవాలని, 2014 లో జరిగిన సంక్షేమ , అభివృద్ధి పథకాలు, ఇప్పుడు జరుగుతున్న గురించి ప్రతి శాఖ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించాలని , ప్రతి శాఖ నిర్వహించే దశాబ్ది ఉత్సవాల లోగో , బ్యానర్లు విరివిగా పెట్టాలని, వెల్ఫేర్ స్కీమ్స్ లో బాగంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతు బంధు , రైతు భీమ లాంటి అనేక సంక్షేమ పథకాలు ఏమైనా పెండింగ్ ఉంటే లబ్దిదారులకు ఈ దశాబ్ది ఉత్సవాలలో అందజేయాలని తెలిపారు. అనంతరం జూన్ 2న కలెక్టరేట్ లో జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల గురించి వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేయాల్సిన పనులను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్రీడల అభ్యున్నతికి విశేష కృషి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో క్రీడల అభ్యున్నతికి విశేష కృషి జరుగుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆలేరు కప్ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ ,క్రికెట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. టాస్ వేసి క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజేత దిశగా ముందుకు సాగి లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. క్రీడా పోటీలలో, గెలుపు ఓటములు సహజమని ,ఓటమి విజయానికి తొలి మెట్టని క్రీడాకారులకు పలు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాని మల్లేశం , మోటకొండూరు వాయిస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, జల్లి నరసింహులు, బాలస్వామి, చింతగింది మురళి, దాసి సంతోష్,పిఎసిఎస్ డైరెక్టర్ బీసా కృష్ణంరాజు, పూల శ్రవణ్, మహేంద్ర యువసేన సభ్యులు, ఆర్గనైజర్స్, క్రీడాకారులు,ప్రజా ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయింపు

- రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ -ఆలేరు టౌన్



ఆలేరు పట్టణ అభివృద్ధికి తగిన విధంగా నిధులు కేటాయిస్తున్నట్లు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మున్సిపల్ పరిధిలో 12 వ వార్డు లో దడిగే మల్లమ్మ ఇంటి నుండి కుమ్మరివాడ, ఈదమ్మ గుడి,రైల్వే ట్రాక్ వరకు స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి పనులు వివరిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మెన్ మొరిగాడి మాధావి వెంకటేష్,కౌన్సిలర్ లు బేతి రాములు, జుకంటి శ్రీకాంత్, దాసి నాగలక్ష్మి సంతోష్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, జింకల రామకృష్ణ, వస్పరి శివ కుమార్, రాజ్ కుమార్, ఎస్ కే మహమూద్, సారాబ్ సంతోష్, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, పత్తి వెంకటేష్,బింగి గణేష్, ఎండీ అష, షాబూ, ఎండీ ఫయాజ్, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా వలిగొండ గ్రామసభ

- స్థానిక సమస్యల పట్ల నిర్లక్ష్యం

నవతెలంగాణ- వలిగొండ



మేజర్ గ్రామపంచాయతీలో రెండు నెలలకు ఒకసారి నిర్వహించే గ్రామసభ అస్తవ్యస్తంగా ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని గ్రామ సభలో నిలదీశారు. శనివారం స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత అధ్యక్షతన గ్రామసభ 12 గంటలకు జరిగింది గ్రామసభ ఆలస్యంగా నిర్వహించడంతో పట్టుమని పదిమంది కూడా హాజరు కాలేదు ఈనెల 29 తేదీ నుండి జూన్ రెండవ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్టాపన శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణ మహోత్సవం పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ప్రజలు ఆ తేదీలలో పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నది దానికి సంబంధించి పారిశుద్ధ్యం మంచినీటి సమస్య వీధిలైట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఓపెన్ డ్రైనేజీలు ఆరోగ్య సిబ్బంది కృష్ణ వాటర్ సిబ్బంది ఎలక్ట్రిషన్ తదితర శాఖల స్థానిక సిబ్బంది గ్రామసభకు పిలిచి వారి సహకారం కోరలేదని నిలదీశారు. కేవలం ఫోన్ ద్వారా సమాచారం అందించమని నిర్లక్ష్యంగా తెలుపుతున్నారన్నారు. ఒకటో వార్డు రెండవ వార్డు ఐదో వార్డు 12వ వార్డు 13వ వార్డు లో నీటి సమస్య నాలుగో వార్డ్ ఆరవ వార్డు 12 వార్డు వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ధ్వంసం అయినా ఇప్పటివరకు పట్టించుకోవడంలేదని అడిగారు. పట్టణం కేంద్రంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. స్థానికంగా వెంచర్లలో 10 శాతం భూమి గ్రామపంచాయతీ ఆధీనంలోకి తీసుకోవడంలో మీనా మేషాలు లెక్కిస్తున్నారని ప్రశ్నించినట్లు తెలిపారు ఇంటి అనుమతులు పేరా ప్రభుత్వం తిరిగి గ్రామపంచాయతీలో జమ చేసిన గత సంవత్సరం 10 లక్షలు వాటి జవాబు చెప్పడం లేదన్నారు. ప్రస్తుత సంవత్సరానికి ఎంత జమైందో స్పష్టత ఇవ్వకుండా దాటే చేశారు అన్నారు మడి గల లో రూ లక్షలాది రూపాయలు పెండింగ్ లో ఉన్న పాలకవర్గం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ గ్రామపంచాయతీ ఆదాయాన్ని నష్టపరిచిన అధికారులు పట్టించుకోవడంలేదని నిలదీశారు. మడిగెల వేలం పాటలలో డీడీలు కట్టకుండా వేలంపాట దక్కించుకోకున్న అక్రమంగా ఉన్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సర్పంచ్ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ పై సోలా మచ్చ గిరి ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

బస్సు జెండాను ఊపి ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



సీఎం కప్ టోర్నమెంట్ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడానికి జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను బస్సులను శనివారం కలెక్టర్ పమేలా సత్పతిజెండా ఊపి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించారు. ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో ఎంపిక కాబడిన 85 మంది పురుషులు 35 మంది మహిళ క్రీడాకారులు మొత్తము 138 మంది క్రీడాకారులను , 11 కోచ్ మేనేజర్లను ముగ్గురు లైజనింగ్ ఆఫీసర్లను మూడు బస్సులలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రాష్ట్రస్థాయి ఎంపికలకు హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్స్ లాల్ బహుదూర్ స్టేడియం గచ్చిబౌలి స్టేడియం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం లో జరిగే పోటీలకు పంపించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ అండాలు, హెచ్డిఎఫ్ సెక్రటరీ స్టాలిన్ బాబు, పీడీలు బాలకృష్ణ , పిఈటిలు నరసింహ, మధుసూదన్, గోపాల్, సునీత భావన , ఉష, కేసు నాగులు, ఆఫీస్ సిబ్బంది , సిలువేరు సైదులు పాల్గొన్నారు.

ఒకే ధరకు డీజిల్, పెట్రోల్ అందజేయాలి



- మంత్రికి వినతి పత్రం అందజేసిన పీఏసీఎస్ చైర్మెన్లు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం:

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కోసం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతుల కన్జ్యూమర పెట్రోల్ బంకులకు డీజిల్, పెట్రోలు రిటైల్ బంకులకు సరఫరా చేస్తున్న ధరలకే సరఫరా చేయాలని కోరుతూ రాష్ట్ర రామకృష్ణారెడ్డితో కలిసి పలువురు పీఏసీఎస్ చైర్మెన్లు శనివారం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పీఏసీఎస్ బంకులు మూతబడడానికి కారణమైన బీజేపీ ప్రభుత్వం, రైతు వ్యతిరేక విధానాలు ఆలంబిస్తుందని ఆరోపించారు. రిటైల్ పెట్రోల్ బంకులకు ఒక రేటు,పీఏసీఏస్ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకులకు అధిక రేటుకు సప్లై చేస్తున్నందున కంజుమార్ బంకులు మూత పడ్డాయని పేర్కొన్నారు. అన్ని బంకులకు ఒకే రకమైన రేటుకు డీజిల్ పెట్రోల్ పంపిణీ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మంత్రిని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నారాయణపురం "చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి,మోత్కూరు చైర్మెన్ అశోక్ రెడ్డి,అడ్డగూడూరు చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న పౌల్ట్రీ ఫామ్ యజమానులు



నవతెలంగాణ -బొమ్మలరామారం

కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ పౌల్ట్రీఫామ్ యజమానులు శ్రమదోపిడీ చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న పౌల్ట్రీ ఫామ్ శనివారం పరిశీలించారు. కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌల్ట్రీ ఫామ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని, యాజమాన్యాలకు తొత్తులుగా ఉంటూ అనేక సంవత్సరాలు నుండి పౌల్ట్రీఫామ్ పనిచేస్తున్న ఇతర రాష్ట్ర కార్మికులు బెంగాల్ ,ఒరిస్సా, ఆంధ్ర, తెలంగాణ కార్మికులు పౌల్ట్రీ ఫామ్ లోనే షెడ్లు వేసి నివాసం ఉంచుకుంటూ రాత్రివేళల పని చేయించుకుంటున్నారన్నారు. భార్యాభర్తలకు జతకు 18000 మాత్రమే చెల్లిస్తున్నారని ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కార్మిక చట్టాలు అమలు చేసే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం ,నాయకులు బంటు శ్రీరాములు ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ మొక్కల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో మండల ఎంపీఓ సలీం నర్సరీ మొక్కలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం ఉన్నందున మొక్కలకు నీరు అధికంగా అందించాలని కోరారు. మొక్కలు బతికించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, గ్రామపంచాయతీ సిబ్బంది వన సేవకురాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఆలేరు మంతపురి రోడ్డు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు నుండి మున్సిపాలిటీలో భాగమైన బహదూర్ పేట మంతపురి మీదుగా వెళ్లే రోడ్డుపై పెద్ద గుంతలతో అత్యంత ప్రమాదకరంగా తయారైంది. ఐదేండ్ల నుండి ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో నిత్యం వందలాది భారీ వాహనాల రద్దీ వల్ల పూర్తిగా ధ్వంసమైంది. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిలిచి వాహనదారులకు మరింత ఇబ్బందిగా మారుతుంది. ఈ దారి గుండా ప్రయాణం చేయాలంటేనే వాహనాదారులు జంకుతున్నారు. వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాలపాలైన సంఘటనలు అనేకము న్నాయి. రహదారి గుండా తరచూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ప్రయాణిస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ,రాత్రి వేళలో అయితే ఎదురుగా వచ్చే భారీ వాహనాల వెలుతురుకు గుంతలు కనిపించక తప్పించబోయి సైకిలిస్టులు, ద్విచక్ర వాహనదారులకి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. .ఇదే దారిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సైతం ఉంది. ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోలేకపోవడం విచారకరమని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డును బాగు చేసి సమస్యలు తీర్చాలని పలుమార్లు స్థానికులు వినతులు ఇచ్చిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. గతంలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డును పరిశీలించి నప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా తక్షణమే నిధులు మంజూరు చేసి రోడ్డుతో పాటు ఈ దారిలో ఉన్న లో లెవెల్ కాజువేల స్థానంలో హైలెవెల్ కాజువేలు నిర్మించాలని కోరుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణంలోని రాంశివాజీ నగర్‌కు చెందిన ఆలేటి రమేష్ కుమారుడు ఆలేటి కేతన్ ప్రమాదవశాత్తు మృతి చెందగా శనివారం పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.మృతికి సంతాపం తెలుపుతూ తక్షణ సహాయంగా కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జల్లి నరసింహులు, చిన్ని శివ మల్లు, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్,ఆలేటి భాస్కర్,ఆలేటి అజయ్,భరత్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు ఇరువైపులా మట్టి పోయించాలి



వలిగొండరూరల్: గ్రామాల్లో సిసి రోడ్లు వేసి వాటికి ఇరుపక్కల మట్టి పోయడం మరిచారని వెంటనే పోసిన సీసీ రోడ్లకు ఇరువైపుల మట్టి పోయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారంమండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సిసి రోడ్లను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్లు నిర్మాణం చేసిన తర్వాత వాటికి ఇరువైపులా మట్టి పోయడం కాంట్రాక్టర్లు మర్చిపోయారని వెంటనే మట్టి పోయాలని డిమాండ్ చేశారు. వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు వరకు బీటీ రోడ్డును నిర్మాణం చేయాలని, ధర్మారెడ్డి కాల్వ పరిధిలో ఉన్న పంట కాలువకు తూములు కల్వర్టులు పూర్తిగా ధ్వంసమై రైతాంగం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వెంటనే తూముల కల్వర్టుల నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్లు ఆకుల మారయ్య, మాడుగుల వెంకటేశం, సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,చేగూరి నరసింహ,రొండి మల్లేశం, చేగూరి రాములు లు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- మోటకొండూర్

మండలంలోని చాడ గ్రామంలో దేవల్ల పాపయ్య మృతిచెందగా కుటుంబ సభ్యులను మాతృ సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో మాతృ సేవ సమితి సభ్యులు గుర్రాల రమేష్ ,ఏలూరు అశోక్, మహమద్ యూనిస్ , సొప్పరి సైదులు కోత్తోజు రవి , యాట రామచందర్ ,వెంకటేష్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి ,దుర్గాప్రసాద్ రావులపల్లి సతీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

నేరాలు జరగకుండా నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 39 వ వార్డు గాంధీనగర్ యాదవ సంఘం భవనంలో సిసి కెమెరాలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. నేరాలు జరిగిన సమయంలో అసలు నేరస్థులు ఎవరో గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ రూ. 10 లక్షల వ్యయంతో 39 వ వార్డులో 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. గాంధీ నగర్ లో సిసి కెమెరాలు ఏర్పాటుతో మున్సిపాలిటీలోని మిగతా వార్డులకు చెందిన ప్రజలు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తమపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. టూ టౌన్ సిఐ పసుపులేటి నాగదుర్గ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎన్ని కేసులు సీసీ కెమెరాలు ద్వారా గుర్తించడం జరిగిందని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సీసీ కెమెరాల వినియోగం, వాటి పనితీరు పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక కౌన్సిలర్ దాసరి గోపమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దాసరి సాయి, గుర్రం వెంకన్న బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ 88 వ వర్ధంతి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రజాసంఘాల దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతి శనివారం నిర్వహించారు. దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నరసింహ, మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ వడ్త్య దేవేందర్ నాయక్ హాజరై మాట్లాడారు. నేటి మహిళలు రమాబాయి అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ డివిజన్ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ భవనం నిర్వహణ డివిజన్ కమిటీ అధ్యక్షులు పొట్ట మురళి, దళిత రత్న అవార్డు గ్రహీత ఎర్ర ఆంజనేయులు, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి బుర్రి వెంకన్న, వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, నల్ల శేఖర్, పల్లె బాలయ్య, రేవల్లి ముత్యాలు, గార్లపాటి గోవర్ధన్, బక్కతట్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అపద్బాంధవుడు పాండురంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వైష్ణవి కన్ స్ట్రక్షన్స్ చైర్మెన్, పారిశ్రామిక వేత్త బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ఫౌండేషన్ ద్వారా అనాదలకు, వికలాంగులకు, వృద్ధులకు వివిధ రుగ్మతలతో బాధపడుతున్న బాధితులకు ముందుకు వచ్చి ఆపన్న హస్తం అందిస్తూ అపద్బాంధవుడిలానే కాకుండా దేవాలయాలకు విరాళాలు అందిస్తున్నారు. శనివారం మండలంలోని చింతపల్లి గ్రామంలో నిర్మాణం చేపడుతున్న దుర్గ ఆలయానికి, కోమటికుంట తండా పంచాయతీ పరిధిలోని బసోనిబావి తండాలో ఆంజనేయ స్వామి ఆలయాల ఒక్కక్క గ్రామానికి రూ.50వేల చొప్పున లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలోపెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, యువ నాయకులు వాసికర్ల వినయ్‌రెడ్డి, సర్పంచులు నడ్డి లింగయ్య, చామకూరి చిన లింగారెడ్డి, సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి, బాణావత్ శంకర్, జిల్లా నాయకులు రమావత్ రవినాయక్, ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, మిట్టపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అబద్ధాల మాటలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాల మాటలతో మరోసారి మోసం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రయత్నాలు చేస్తున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం చందంపేట మండలం నక్కల గండి ప్రాజెక్టు పనులను పరిశీలించి మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా నక్కలగండి ప్రాజెక్టు వద్ద గంటెను మట్టి తీసే నాధుడే లేడని, బీజేపీ నాయకులు ప్రాజెక్టును సందర్శించి పనులు ఎందుకు జరగడం లేదని ప్రశ్నిస్తే, స్థానిక ఎమ్మెల్యే జీర్ణించుకోలేక అవాకులు చివాకులు పేలుతున్నారన్నారు. ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి కేసిఆర్ దగ్గరికి వెళ్లి నక్కలగండి ప్రాజెక్టు పూర్తి కావడం కోసం నిధులు తీసుకొచ్చి రాబోయే ఎన్నికలలో రవీంద్ర కుమార్ పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ, రాష్ట్ర నాయకులు లాలు నాయక్ ,కళ్యాణ్ నాయక్ ,వివిధ మండలాల అధ్యక్షులు అంజి నాయక్ ,గుండాల అంజయ్య ,పప్పు సైదులు, చివర్ల రమేష్, సాంబశివుడు , వినోద్ రాథోడ్, కొమ్ము వెంకటయ్య, పగిళ్ల సాగర్ ,జల్దా భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇండ్ల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ ప్రజల దశాబ్దాల సొంతింటి కల నేటితో నేరవేరబోతుంది. ఆన్‌లైన్‌లో నమోదుచేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న వారికి మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా నేడు స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి పట్టాలు అందజేయనున్నారు. ఎవరి పట్టాలు వారి ఇంటికి నేరుగా వచ్చి ఇవ్వడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

యువకుడిని హత్య చేసిన నిందితుల అరెస్టు, రిమాండ్

- వివరాలను వెల్లడించిన డీఎస్పీ నాగేశ్వర్‌రావు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో యువకుడిని హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు దేవరకొండ డీఎస్పీ ఎం .నాగేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కట్టంగూరు మండలం దుగ్గినెల్లి గ్రామానికి చెందిన బొడ్డు సంతోష్(18), కొప్పోలు గ్రామానికి చెందిన 17 సంవత్సరాల బాలిక నల్లగొండలో చదువుతూ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఈనెల 25వ తేదీన అమ్మాయిని కలవడానికి గ్రామానికి వచ్చాడు. ఇరువురు కలిసి అమ్మాయి ఇంటిలో మాట్లాడుతుండగా తండ్రి ఆవుల మల్లయ్య వ్యవసాయ పనులు ముగించుకొని అదే సమయానికి ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఇద్దరు మాట్లాడుకుంటూ కనిపించడంతో ఇంటి పక్కన ఉన్న తమ బంధువు ఆవుల నాగేష్, బాలిక నాయనమ్మ ఆవుల రాములమ్మలు ఎన్నిసార్లు మందలించిన వినకుండా అమ్మాయిని ప్రేమ వ్యవహారంతో కలుస్తున్నాడన్న కోపంతో అందుబాటులో ఉన్న రోకలి బండతో తలపై, కాళ్లపై, చేతులపై, ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపినట్లు సమాచారం అందడంతో కొండమల్లేపల్లి సీఐ శ్రీనివాసు, గుర్రంపోడు ఎస్సై శివప్రసాద్‌లు సంఘటన స్థలానికి వెళ్లినట్లు తెలిపారు. గతంలో కూడా ప్రేమ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా షీ టీం ద్వారా ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. సంతోష్‌ని చంపిన అనంతరం భయంతో ముగ్గురు నిందితులు పారిపోయినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కొప్పులు గ్రామానికి వచ్చినట్లు తమకు సమాచారం అందడంతో వారిని పట్టుకుని విచారించగా తామే హత్య చేసినట్లు ఒప్పుకున్నారని డీఎస్పీ తెలిపారు. శనివారం నల్లగొండ కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. ఈ సమావేశంలో కొండమల్లేపల్లి సీఐ శ్రీనివాస్, గుర్రంపోడు ఎస్సై శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ వర్ధంతి

నవతెలంగాణ-కేతేపల్లి

భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన దేశ ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా శనివారం కేతేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ.యూసుఫ్ జానీ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కోట పుల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు భయ్యా ముత్తయ్య ఎస్సీ సెల్ మండల నాయకుడు మట్టి ఆందోని పాల్గొన్నారు.

మిర్యాలగూడ : భారత దేశ మొట్ట మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి స్థానిక రాజీవ్ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ పోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, గుంజా శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, బీసీ నాయకులు వెంకటేష్ గౌడ్, రవి, అజయ్, పాతూరు శరత్, పళ్ళు తదితరులు పాల్గొన్నారు.

మహాజన్ సంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, నాగారం మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు నాగు వెంకన్న, బీజేపీ మండల నాయకులు గిరి ప్రసాద్, సురేష్, అనంతుల సోమేష్ గౌడ్, సైదులు, మంగదొడ్ల రమేష్, పేరాల వెంకన్న, అర్జున్, శిరస్సు వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-నాగారం

నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. పేదలకు సొంత ఇల్లు ఇవ్వలేని ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని విమర్శించారు. వెంటనే ప్రభుత్వ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గుడి పూరి వెంకటేశ్వర్లు, నిర్మల, మారయ్య, కండే బిక్షం, వెంకన్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండా ఎర్రజెండా

నవతెలంగాణ -ఆలేరు రూరల్

హమాలీ కార్మికులకు ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు .శనివారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఏఐటీయూసీ హమాలీ కార్మికుల నూతన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన హమాలీ కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండ గట్టాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, గిరిబోయిన స్వామి, చౌడబోయిన నరసింహ, సందీప్ ,ఎల్లయ్య, ప్రభాకర్ ,మహేష్, భాస్కర్, నరసయ్య, ఆంజనేయులు, తిరుపతి ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల తెలంగాణ విద్యార్థి విభాగం మాజీ అధ్యక్షులు జనపాల శ్రీనివాస్ శనివారం హైదరాబాదులో తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర తెలంగాణ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో వంద పడకల హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చండూర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతోపాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 4 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో సిపిఐ ఆధ్వర్యంలో లక్ష మందితో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గం సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శిలు డాక్టర్ కె .నారాయణ, అజీజ్ పాషా, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, గాయకులు వందేమాతరం శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నట్టు తెలిపారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, ఉషయ్య రమేష్ పాల్గొన్నారు.

బండి సంజయ్‌కి స్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శనివారం హైదరాబాదు నుండి ఖమ్మంకు వెళ్తుండగా మార్గం మధ్యలో నకిరేకల్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి శ్యామ్‌రెడ్డి, గుర్రం నాగచంద్రు, జల వెంకన్న, పబ్బు వెంకన్న, బ్రహ్మయ్య, ప్రకాష్, గోపాల్, రమేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

108 పైలట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

108 అంబులెన్స్‌లో 16 సంవత్సరాలుగా పైలట్‌గా సేవలందించి అనారోగ్యంతో మృతి చెందిన అబ్దుల్ హుస్సేన్‌కు శనివారం రాష్ట్ర 108 ఉద్యోగుల ఆధ్వర్యంలో రూ.1, 08,000 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా 108 సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ట్రెజరీ. గౌస్, ఉద్యోగులు కిరణ్, యాదగిరి, సునీల్, శేఖర్ రెడ్డి, నాగాచారి , చంద్రశేఖర్ , రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా 108 అధికారులు, తెలంగాణ రాష్ట్ర 108 సంఘం రాష్ట్ర నాయకులు, ఉద్యోగులను అభినందించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రైతులకు ఫర్టిలైజర్ షాప్ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు ఇన్‌చార్జి ఏడీఏ పద్మావతి అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం శ్రీ లక్ష్మి నరసింహ ఫర్టిలైజర్ బజ్జూరి విశ్వనాథం ఎరువుల దుకాణం ఇతర ఫర్టిలైజర్ షాపులను ఆలేరు మండల వ్యవసాయ అధికారిని పద్మజతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మొదన్నారు. లైసెన్స్ ఉన్న దుకాణాల లోనే విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, గుండాల,పావని, లావణ్య, ఆలేరు ఎస్ఐ, జి.వెంకట శ్రీనివాస్, దుకాణ యజమానులు పడిగల రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.